ఘనంగా ముగిసిన నమస్తే బొనాంజా

- నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో తొమ్మిదిరోజులు నిర్వహణ
- ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ పండుగ వరకు..
- తొమ్మిది రోజులూ లక్కీడ్రా.. విజేతలకు బహుమతులు
- సంస్థల యజమానుల హర్షం
- బహుమతులు పొందిన ఆనందంలో వినియోగదారులు

హైదరాబాద్ లక్డీకాపూల్ కున్ హుందాయ్ షోరూంలో లక్కీ డ్రా విజేతలను ప్రకటిస్తున్న సంస్థ సీవోవో అశోక్‌యాదవ్, బిజినెస్ హెడ్ రాఘవేందర్‌రెడ్డి, డీజీఎం కార్తీక్, నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఏడీవీటీ జీఎం ఎన్ సురేందర్‌రావు, మేనేజర్ సురేందర్‌రెడ్డి

తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 10: తొమ్మిది రోజులపాటు వినియోగదారులకు లక్కీడ్రాతో బహుమతులు అందించి, అమ్మకందారుల సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లిన నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే షాపింగ్ బొనాంజా గురువారం ఘనంగా ముగిసింది. ఆఖరి రోజు లకిడీకాపూల్‌లోని కున్ హుందాయ్ షోరూమ్‌లో చివరి లక్కీ డ్రా ఆసక్తిగా జరిగింది. వ్యాపారులు, వినియోగదారులకు మధ్య సంధానకర్తగా కొత్త ఒరవడికి శ్రీకారంచుడుతూ.. పదేండ్లుగా నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికలు సంయుక్తంగా చేపట్టిన షాపింగ్ బొనాంజాకు అనూహ్య స్పందన లభించింది. పండుగల నేపథ్యంలో సామాజిక ధృక్పథంతో వ్యాపారస్తుల ఉత్పత్తుల అమ్మకాలను, సేవలను పెంచేందుకు కస్టమర్లకు ప్రత్యేకంగా కూపన్లను అందించి ప్రతీ రోజు డ్రా ద్వారా బహుమతులను అందించింది. ఎంగిలిపూల బతుకమ్మ మొదలు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ వరకు తొమ్మిది రోజుల పాటు నగరంలో ఎంపిక చేసిన షాప్‌లలో కొనుగోలు చేసిన కస్టమర్లను ప్రోత్సహిస్తూ ప్రతి రోజు డ్రా తీసి బహుమతులను అందించారు. ముగింపు లక్కీడ్రా విజేతలుగా కున్ హుందాయ్ షోరూమ్ కస్టమర్ శశికళ మన్నాలీ (011258), సయ్యద్ అలీదొద్దీన్(006347), బి. జయరాజ్(038976) నిలిచి బహుమతులకు ఎంపిక య్యారు. కున్ హుందాయ్ సీవోవో ఎస్ అశోక్ యాదవ్, బిజినెస్ హెడ్ జీ రాఘవేందర్‌రెడ్డి, నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే అడ్వర్టైజ్‌మెంట్ జనరల్ మేనేజర్ ఎన్ సురేందర్‌రావు, మేనేజర్ ఎస్ సురేందర్ రెడ్డి పాల్గొని విజేతలను ఎంపిక చేశారు.

స్పాన్సర్లకు కృతజ్ఞతలు

బతుకమ్మ, దసరా పండుగల సందర్భాన్ని పురస్కరించుకుని పదేండ్లుగా దసరా బొనాంజాలో పాల్గొని విజయవంతం చేస్తున్న స్పాన్సర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు. తొమ్మిది రోజులుగా ప్రతీ రోజు లక్కీ డ్రా తీస్తూ పారదర్శకంగా ముగ్గురు కస్టమర్లకు బహుమతులను అందిస్తున్నాం. లక్కీ డ్రా ద్వారా తొమ్మిది మందికి స్మార్ట్‌ఫోన్లు, తొమ్మిది మందికి ఎల్ఈడీ టీవీలు, మరో తొమ్మిది మందికి గిఫ్ట్ ఓచర్లను అందించాం. గురువారం కొనుగోలు చేసిన కస్టమర్ల కూపన్ల నుంచి ముగ్గురిని లక్కీ డ్రా ద్వారా బహుమతులకు ఎంపిక చేశాం. కొనుగోలుదారులకు అమ్మకందారులకు అనుసంధానంతో స్వచ్ఛందంగా బహుమతులను అందిస్తున్నాం.

- నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే అడ్వర్టైజ్‌మెంట్ జనరల్ మేనేజర్ ఎన్ సురేందర్‌రావు

పదేండ్లుగా ప్రోత్సాహం

పండుగ సమయాల్లో ప్రజలను ప్రోత్సహిస్తూ కొనుగోళ్లు పెరిగేలా నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికలు వ్యాపార సంస్థలకు తోడ్పాటును అందించడం హర్షించదగిన విషయం. పదేండ్లుగా లక్కీ డ్రాల ద్వారా స్వచ్ఛందంగా వినియోగదారులకు బహుమతులు అందిస్తూ ముమ్మలను ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞతలు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలకు తాము సిద్ధంగా ఉన్నాము.

- కున్ హుందాయ్ సీవోవో ఎస్ అశోక్ యాదవ్

ఆ 11 మంది ఏఐఎస్‌లు వెనక్కి!

- క్యాడర్ మార్చాలన్న విజ్ఞప్తికి తిరస్కరణ
- ఏపీకి ఐదుగురు ఐఏఎస్‌లు, ముగ్గురు ఐపీఎస్‌లు, తెలంగాణకు ముగ్గురు ఐఏఎస్‌లు
- 16లోగా రిపోర్ట్ చేయాలని ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే తెలంగాణ): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కొనసాగుతున్న 11 మంది ఆలిండియా సర్వీసెస్ (ఏఐఎస్) అధికారులకు ఎదురుదెబ్బ తగిలింది. తమ క్యాడర్‌ను మార్చాలని వారు పెట్టుకున్న విజ్ఞప్తిని కేంద్ర అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తిరస్కరించింది. ఇందులో తెలంగాణ నుంచి ఐదుగురు ఐఏఎస్‌లు, ముగ్గురు ఐపీఎస్‌లు ఉండగా, ఏపీ నుంచి ముగ్గురు ఐఏఎస్‌లు ఉన్నారు. వారిని వెంటనే రిలీవ్ చేయాలని ఈ నెల 9న రెండు రాష్ట్రాల సీఎస్‌లకు కేంద్రం లేఖలు పంపింది. ఏపీ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, రొనాల్డ్‌రోస్, ఆమ్రపాలి కాట, వాణీప్రసాద్, ప్రశాంతి, ఐపీఎస్‌లు అంజనీకుమార్, అభిలాష బిస్ట్, అభిషేక్ మహంతి ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్నారు. తెలంగాణకు చెందిన ఐఏఎస్‌లు హరికిరణ్, శ్రీజన, శివశంకర్ ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్నారు. వారు తమ క్యాడర్‌ను మార్చాలంటూ గతంలో అంతర్గత వ్యవహారాల శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఇవి దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉండటంతో వెంటనే దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు ఈ ఏడాది జనవరిలో తీర్పు ఇచ్చింది. ఈ మేరకు దీపక్ ఖండేఖర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. క్యాడర్ మార్పు కోరుకుంటున్న రెండు రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్ అధికారులు ఈ ఏడాది జూలైలో ఢిల్లీకి వెళ్లి కమిషన్ ముందు తమ వాదనలు వినిపించారు. అనంతరం వారి ప్రతిపాదనలను కమిషన్ తిరస్కరించిందని కేంద్రం తాజా లేఖల్లో పేర్కొన్నది. ఈ నెల 16వ తేదీలోగా బదిలీ అయిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. మరోవైపు తెలంగాణలో పనిచేస్తున్న ఐఏఎస్‌ల్లో కొందరు ఏపీకి వెళ్లేందుకు సుముఖంగా లేరని తెలుస్తున్నది. రాజకీయ పలుకుబడిని ఉపయోగించి తెలంగాణలోనే ఉండేలా ప్రయత్నాలు మొదలుపెట్టినట్టు సమాచారం.



వివిధ ఆహార పదార్థాల ద్వారా లభించే ఎన్నో ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ ఇంకా ఎన్నో అత్యుత్తమ పోషకాలు కేవలం గుడ్లు తినడం ద్వారా లభిస్తాయి. రెటినోల్ (విటమిన్ A), రిబోఫ్లావిన్ (విటమిన్ B2) ఫోలిక్ యాసిడ్ (విటమిన్ B9) విటమిన్ B6, విటమిన్ B12, కొలిన్, ఐరన్, ఫాస్ఫరస్ మరియు పొటాషియం, కోఎంజైమ్ మరియు 6 గ్రాముల ప్రోటీన్‌తోసహా మానవులకు అవసరమైన అన్ని అమైనో ఆమ్లాలు గ్రుడ్లలో విరివిగా లభిస్తాయి.

ప్రపంచ గుడ్డు దినోత్సవం సందర్భంగా నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితం ధృఢంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటుంది.

సండే హో యా మండే, రోజ్ ఖావో అండే.